# అభివృద్ధిపథంలో నీటిపారుదల రంగం



# అనితర సాధ్యమైన అభివృద్ధితో నిండుగా నీటిపారుదల రంగం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం. సుమారు 70 శాతం ప్రజానీకానికి వ్యవసాయమే జీవనాధారం. వ్యవసాయానికి అతి ప్రధానమైనది నీరు. నీరు ఎక్కడ సమృద్ధిగా ఉంటుందో ఆయా ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం. అందుకే తెలుగుదేశం ప్రభుత్వం నీటిపారుదల రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.

1994-2003 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వ హయంలో కొత్తగా 10.69 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించింది. అంతేగాక 18 లక్షల ఎకరాల గాప్ ఆయకట్టను స్థిరీకరించింది. అదే కాంగ్రెస్ పార్టీ పాలనలో 1989-94 మధ్య ఐదేళ్లలో కేవలం 1.60 లక్షల ఎకరాలు మాత్రమే అదనంగా సాగులోకి వచ్చాయి.

ఇక నీటిపారుదల రంగానికి బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే 1989-94 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం 2400 కోట్ల రూపాయలలోపే కేటాయించగా, 1994 నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశం ప్రభుత్వం దాదాపు 8,900 కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన చిన్న నీటి పారుదల రంగానికి తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది.



నాగార్జున సాగర్ ప్రాజెక్టు, గుంటూరు జిల్లా



ప్రకాశం బ్యారేజి, విజయవాడ

వృధాగా సముద్రం పాలవుతున్న గోదావరి జలాల వినియోగానికి తెలుగుదేశం ప్రభుత్వం దేవాదులతో సహా పలు ఎత్తిపోతల ప్రాజెక్టులను చేపడుతోంది. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎదురయ్యే అంతరాష్ట్ర సమస్యల పరిష్కారానికై "గోదావరి నదీ జలాల వినియోగ సంస్థ"ను ఏర్పాటు చేసింది. కర్ణాటక ప్రభుత్వం కృష్ణానది ఎగువన ఆలమట్టితో పాటు పలు ప్రాజెక్టులను నిర్మించడంతో గత రెండేళ్లుగా మన రాష్ట్రం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటోంది. ఈ విషయంలో కూడా స్థానిక కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర శ్రేయస్సుకు భంగం వాటిల్లే విధంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక నుంచి 50 టిఎంసిల నీటిని మన రాష్ట్రానికి విడుదల చేయించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు సహకరించడం లేదు.

రైతు శ్రేయస్సే ప్రధానంగా భావించే తెలుగుదేశం ప్రభుత్వం దేవాదులతో సహా పలు పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు సంపాదించింది. అంతేగాక, ఆ ప్రాజెక్టు పనులు చేపట్టడానికి వీలుగా దేశ, విదేశీ ఆర్థిక సంస్థల నుంచి రుణ సహాయం పొందడానికి కూడా అవిరళ కృషి చేస్తోంది. గోదావరి జలాల వినియోగానికి ప్రతిపాదించిన దేవాదుల తదితర ప్రాజెక్టులకు ఆస్ట్రియా దేశం ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ ప్రయత్నాలు మంచి



ఫలితాలనిచ్చాయి. లక్షలాది ఎకరాలు సస్యశ్యామల మయ్యాయి.

అదే సమయంలో నీటి పొదుపు, నీటి ప్రాధాన్యతలను గురించి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ప్రభుత్వం జల చైతన్య యాత్రలను కూడా నిర్వహించింది. వివిధ పథకాల ద్వారా జలసంరక్షణ పనులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోంది.



శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు జిల్లా

- ★ వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా వంటి జీవనదులతో పాటు పెన్నా, వంశధార వంటి అనేక నదులు, వాగులు, వంకలు వ్యవసాయ రంగానికి తద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయి.
- ★ రాష్ట్రంలోని పెద్ద, చిన్న నదులలో మన రాష్ట్ర వాటాగా 2764 టిఎంసిల నీరు లభిస్తుంది.
- ★ దీనిలో ఇంతవరకు మనం 1804 టిఎంసిల నీరు మాత్రమే వినియోగించుకుంటున్నాం.
- ★ ఇంకా 960 టిఎంసిల నీటి వినియోగానికి అవకాశం ఉంది.
- ★ సుమారు 300 కోట్లతో పది భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు చేపట్టిన మరమ్మత్తు పనులు చివరి దశలో ఉన్నాయి.
- ★ శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యాంలు, ప్రకాశం బ్యారేజీ, పెన్నా అహోబిలం డ్యాం, సింగూరు ప్రాజెక్టులకు 81 కోట్లతో రక్షణ చర్యలు చేపట్టబడ్డాయి.



జూరాల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ జిల్లా



కడెం, ఆదిలాబాద్ జిల్లా

★ నిర్మాణంలోగల పలు ప్రాజెక్టులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసి 2005 నాటికి కొత్తగా 15 లక్షల ఎకరాలకు సాగునీరు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

★ రాష్ట్రంలోని వెనుకబడిన, మెట్ట ప్రాంతాలలో సాగునీటి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.

★ తెలుగుదేశం ప్రభుత్వం నీటి పారుదల రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేస్తోంది. 2001-02 సంవత్సర బడ్జెట్‌లో ఇరిగేషన్ రంగానికి 16.7 శాతం నిధులను పెంచగా, 2002-03 సంవత్సరంలో ఆ కేటాయింపులు 18.5 శాతానికి, 2003-04 సంవత్సరంలో 20.5 శాతానికి పెరిగాయి.



ఎం.ఐ. ట్యాంక్ - లోవగడ్డ, విజయనగరం జిల్లా

★ 1989-94 సంవత్సరాల మధ్య అధికారంలో గల కాంగ్రెస్ ప్రభుత్వం నీటిపారుదల రంగంపై 2400 కోట్ల లోపే ఖర్చు చేసింది.

★ అదే తెలుగుదేశం ప్రభుత్వం 1994 నుంచి 2003 వరకు 8900 కోట్లు వ్యయం చేసింది.

★ 1994 నుంచి 2003 వరకు 10.69 లక్షల ఎకరాలకు అదనంగా సాగు నీటి వసతి కల్పించడబడింది.

★ 18 లక్షల ఎకరాల గాప్ ఆయకట్టను స్థిరీకరించడం జరిగింది.





సంగం ఛానల్ పునర్నిర్మాణ పనులు

★ కాంగ్రెస్ హయాంలో అంటే 1989-94 మధ్య కాలంలో కేవలం 1.6 లక్షల ఎకరాలు మాత్రమే కొత్తగా సాగులోకి వచ్చాయి.

★ ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఈ రంగానికి 2177 కోట్లు కేటాయించారు.

★ ఈ ఏడాది కొత్తగా 5 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పన చేయడం లక్ష్యం.

★ కోస్తా ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో రానున్న కాలంలో కొత్తగా 7 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల 23 ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతోంది.

★ భారీ, మధ్య తరహా ప్రాజెక్టులకు అవకాశం లేని మెదక్, రంగారెడ్డి, విజయనగరం, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నది.



కాటన్ బ్యారేజీ, రాజమండ్రి

## గోదావరి నదీ జలాల వినియోగ సంస్థ

★ ఏటా వృధాగా సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను వీలైనంత అధికంగా వాడుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

★ గోదావరి నదిపై దేవాదుల ఎత్తిపోతల పథకంతో పాటు ఇచ్చంపల్లి, పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణంపై కూడా ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది.



తాండవ ప్రాజెక్టు, విశాఖపట్నం



సగిలేరు, కడప జిల్లా

★ గోదావరి నదీ జలాలలో మన రాష్ట్ర వాటా 1480 టిఎంసిలు

★ ఇప్పుడు 745 టిఎంసిల నీరును మాత్రమే వాడుకుంటున్నాం.

★ 115 టిఎంసిల నీటి వినియోగానికి వీలుగా ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి.

★ కొత్త ప్రాజెక్టులకు 620 టిఎంసిల నీరు అందుబాటులో ఉంది.

★ తెలంగాణాలోని 7 జిల్లాలు, కోస్తా ఆంధ్రలోని 3 జిల్లాలకు గోదావరి నీటిని తరలించి, గోదావరి నీటిని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం "గోదావరి నదీ జలాల వినియోగ సంస్థ"ను ఏర్పాటు చేసింది.

★ ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి ఎదురయ్యే అంతరాష్ట్ర సమస్యల పరిష్కారానికై కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పడింది.

★ ఇంకా గోదావరిపై ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం, పెన్‌గంగ, ప్రాణహిత వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

★ 32 మధ్య తరహా ప్రాజెక్టులతో సహా 47 టిఎంసిల నీటిని వినియోగించుకునేందుకు వీలుగా మైనర్ ఇరిగేషన్ పథకాలను కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది.



★ 37.29 కోట్ల వ్యయంతో 63 మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టుల మరమ్మతు పనులు శరవేగంతో కొనసాగుతున్నాయి.

★ రాష్ట్ర వ్యాప్తంగా 289 మైనర్ ఇరిగేషన్ పథకాలు నిర్మాణంలో ఉన్నాయి.

★ ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైన 4,948 చిన్న నీటి వనరుల మరమ్మత్తు పనులను 226 కోట్లతో ప్రభుత్వం చేపట్టింది. వీటిలో అత్యధిక పనులు పూర్తి అయ్యాయి.

★ సుమారు రూ. 230 కోట్లతో 136 ఎత్తిపోత పథకాలు చేపట్టడం జరిగింది.

★ అన్ని జిల్లాలలో కొత్త మైనర్ ఇరిగేషన్ పథకాల అవకాశాల పరిశీలనకు 23 కొత్త డివిజన్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

★ నిర్మాణంలోగల ప్రాజెక్టులకు నిధులు సమీకరించి వాటిని నిర్ణీత గడువులో పూర్తి చేసి వాటి ఫలాలు ప్రజలకు అందించాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

★ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అసాధ్యమని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాల నేతల విమర్శలను తిప్పికొడుతూ ఈ ప్రాజెక్టు సుసాధ్యమేనని తెలుగుదేశం ప్రభుత్వం త్వరలో నిరూపించబోతోంది.



లోయర్ సగిలేరు



ఎన్.టి.ఆర్. సాగర్


నిజాం సాగర్, నిజామాబాద్ జిల్లా

★ శ్రీరాంసాగర్ రెండో దశ, వరద కాలువ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చురుకుగా జరపడానికి వరంగల్ చీఫ్ ఇంజనీరు నేతృత్వంలో వరంగల్, జగిత్యాలల్లో రెండు సర్కిల్స్ ఏర్పాటు చేసింది.

★ సుమారు 49.31 కోట్ల వ్యయంతో 3648 కిలోమీటర్ల పొడవుగల పంట కాలువల పునరుద్ధరణ పనులు జరిగాయి.

## కొత్త ప్రాజెక్టులు

★ ***దాదాపు 7 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల 23 భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి అవి:***

### ఆంధ్రా ప్రాంతం


తమ్మిలేరు ప్రాజెక్టు, పశ్చిమ గోదావరి జిల్లా

- జంఝావతి ప్రాజెక్టు
- పెద్దగడ్డ రిజర్వాయర్
- తోటపల్లి బ్యారేజీ
- తారకరామ తీర్థ సాగరం
- వంశధార I, II దశలు
- తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్
- పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్
- గుండ్లకమ్మ రిజర్వాయర్
- ఎస్.ఎస్. లింక్ కెనాల్
- వెలిగొండ ప్రాజెక్టు
- పులిచింతల ప్రాజెక్టు
- మోపాడు ట్యాంకు
- అత్తాకోడళ్ల చెరువు



### తెలంగాణా ప్రాంతం

- కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్
- అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్
- గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్
- గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ (దేవాదుల)
- భీమా లిఫ్ట్ ఇరిగేషన్


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కరీంనగర్ జిల్లా

### రాయలసీమ ప్రాంతం

- గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్
- పోలార్డ్ ఛానల్
- వెయిర్ ఛానల్
- కోడూరు, ఏడూరు ఛానల్

★ శ్రీశైలం కుడి బ్రాంచ్ కాలువ, శ్రీరాంసాగర్ I, II దశలు, తెలుగుగంగ, ఎ. మాధవరెడ్డి కాలువ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, సోమశిల, వంశధార రెండో దశ, ఎస్.ఆర్.ఎస్.పి., వరద కాలువ వంటి ప్రాజెక్టుల నిర్మాణం దాదాపుగా పూర్తి అయ్యాయి.


కందలూరు, చిత్తూరు జిల్లా

★ వివిధ ఆర్థిక సంస్థల నుంచి నిధులు సమకూర్చుకుని 18 మధ్యతరహా 85 చిన్న తరహా ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు ముమ్మర చర్యలు

★ వెలిగొండ, గాలేరు-నగరి, హంద్రి-నీవ, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు.



సింగూరు ప్రాజెక్టు

## లెండి ప్రాజెక్టుపై ఒప్పందం

★ మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, మహా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సుశీల్‌కుమార్ షిండేల సమక్షంలో లెండి ప్రాజెక్టుపై ఉభయ రాష్ట్రాల మధ్య ఈ ఏడాది నవంబరు 18వ తేదీన ఒప్పందం కుదిరింది.

★ లెండి ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 275.83 కోట్లు

★ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా రూ. 117.86 కోట్లు

★ మహారాష్ట్ర వాటా రూ. 157.97 కోట్లు

★ ఈ ప్రాజెక్టు వల్ల మన రాష్ట్రంలో 11,214 హెక్టార్లు, మహారాష్ట్రలో 15,710 హెక్టార్లకు సాగునీటి వసతి

★ మన రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.98 కోట్ల చెక్కును మహారాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది.



వంశధార ప్రాజెక్టు, శ్రీకాకుళం

## ప్రస్తుతం నిర్మాణం చురుకుగా సాగుతూ వివిధ దశల్లో ఉన్న ప్రాజెక్టులు

### వంశధార ప్రాజెక్టు

★ 9729 ఎకరాలకు నీటి సరఫరా జరుగుతోంది.

★ ఎడమ ప్రధాన కాల్వ (ఎల్ఎంసి) కింద మిగిలి ఉన్న పనులు పురోగతిలో ఉన్నాయి.

★ వంశధార రెండవదశ కింద రూ. 17 కోట్లతో పనులు ఈ ఏడాది పూర్తి చేయడం జరుగుతోంది.



### మద్దువలస ప్రాజెక్టు



మద్దువలస, ప్రకాశం జిల్లా

★ 7500 ఎకరాలకు నీటి పారుదల

★ కుడి ప్రధాన కాల్వ (ఆర్ఎంసి) కింద 36వ కిలోమీటరు నుండి 50.704 కిలోమీటరు మధ్య పనులు, పంటకాల్వల పనులు పురోగతిలో ఉన్నాయి.

### జంఝావతి రిజర్వాయర్

★ స్పిల్‌వే రెగ్యులేటర్ పనులు హెడ్‌స్థాయి పనులు

★ I ఆర్ డిస్ట్రిబ్యూటరీ పనులు, 8 మీడియం ప్రాజెక్టుల కింద 38 ఎపిఇఆర్‌పి పనులు పురోగతిలో ఉన్నాయి.

★ వచ్చే సీజన్ కల్లా 7 వేల ఎకరాలకు నీరు అందించే విధంగా లోలెవల్ కెనాల్ పూర్తి చేయడానికి రూ. 7 కోట్లతో అదనపు పనులు మంజూరు చేయడం జరిగింది.



వెంగళరాయ ప్రాజెక్టు, విజయనగరం

### పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టు

★ 5 వేల ఎకరాలకు నీరందుతుంది.

★ స్పిల్‌వే, 11 ఆర్ డిస్ట్రిబ్యూటరీ పనులు పురోగతిలో ఉన్నాయి.

★ స్పిల్‌వే గేట్లు అమర్చే పనులకు టెండర్లు ఖరారు చేయడం జరుగుతున్నది.



ఆంధ్ర రిజర్వాయర్ ప్రాజెక్టు

## ఆంధ్ర రిజర్వాయర్ ప్రాజెక్టు

* 4525 ఎకరాలకు నీటిపారుదల
* హై లెవల్ కెనాల్ ప్రారంభం నుంచి 1.765 కిలోమీటరు వరకు తవ్వకం పనులు, ఎడమ ప్రధాన కాల్వ సిసి లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

## వరాహ రిజర్వాయర్ ప్రాజెక్టు

* హెడ్ వర్క్సుకు, ప్రధాన కాల్వకు, డిస్ట్రిబ్యూటరీలకు తుది మెరుగులు దిద్దడం, నీటి పరిమాణానికి సంబంధించి కొలమానాలను ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి.



గండిపాలెం, నెల్లూరు

## టి.కె.ఎల్.ఐ. స్కీం

* 818 ఎకరాలకు నీటి పారుదల
* ఎడమ కాల్వ హెడ్ వర్కర్స్ పనులు పురోగతిలో ఉన్నాయి
* కుడి కాల్వ పనులు పూర్తయ్యాయి
* జాక్‌వెల్/పంపులకు సంబంధించి ఏజెన్సీల నియామకం పూర్తయింది. 2003 డిసెంబర్ నాటికి పనులు పూర్తవుతాయి.

## గండిపాలెం ప్రాజెక్టు

* కుడి, ఎడమ కాల్వలకు లైనింగ్ పనులు చేపట్టవలసి ఉంది.



## సోమశిల ప్రాజెక్టు

* 32,400 ఎకరాలకు నీటి పారుదల
* కావలి కాల్వ ఎస్ఎఫ్‌సి, ఎస్ఎఫ్‌సి పనులు, వాటి డిస్ట్రిబ్యూటరీల పనులు పురోగతిలో ఉన్నాయి.
* 14 గ్రామాలలో భూసేకరణకు కాన్సెంట్ అవార్డు పూర్తి కావచ్చింది.



స్వర్ణ ప్రాజెక్టు

## తెలుగు గంగ ప్రాజెక్టు

* లక్ష ఎకరాలకు నీటిపారుదల
* కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో
* విబిఆర్‌ను పటిష్టం చేసే పనులు, విబిఆర్ డిస్ట్రిబ్యూటరీ సిస్టంలో 10,12,14 నుంచి 18 బ్లాకుల పనులు పురోగతిలో ఉన్నాయి.
* ఎస్.పి.వి.బి.ఆర్. వరకు టిజిపి ప్రధాన కాల్వ పనులు చెన్నముక్క పల్లి కెనాల్, ఎస్.పి.వి.బి.ఆర్., ఈ రెండు డిస్ట్రిబ్యూటరీల పనులు పురోగతిలో ఉన్నాయి.
* కండలేరు డ్యామ్ ప్రొటెక్షన్ పనులు, డిస్ట్రిబ్యూటరీ సిస్టం పనులు పురోగతిలో ఉన్నాయి.
* కె.సి. కెనాల్ డిస్ట్రిబ్యూటరీ సిస్టం పనులు కూడా పురోగతిలో ఉన్నాయి.



స్వర్ణముఖి తెలుగుగంగ ప్రాజెక్టు, చిత్తూరు జిల్లా

## ఎస్.ఆర్.బి.సి.

* లక్షా 40 వేల ఎకరాలకు నీటిపారుదల
* ఒకటవ బ్లాక్‌లో తప్ప మిగతా అన్ని బ్లాక్‌లలో డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తయ్యాయి.



కె.సి.కెనాల్, కర్నూలు జిల్లా

★ రూ. 50 కోట్లతో చేపట్టిన మైక్రో నెట్‌వర్క్ పనులు పురోగతిలో ఉన్నాయి.

## కె.సి. కెనాల్

★ సుంకేసుల బ్యారేజి పూర్తయింది

★ ఎ.బి.ఆర్. పనులు 2003 డిసెంబర్ కల్లా పూర్తవుతాయి

★ ప్రధాన కాల్వ సెక్షనింగ్ పనులు పూర్తయ్యాయి

★ 25 కిలో మీటర్ల మేరకు లైనింగ్ పనులు వచ్చే ఏడాదికల్లా పూర్తవుతాయి.

## టిబిపిహెచ్ఎల్‌సి - ఒకటవ, రెండవ దశలు



బుగ్గవంక ప్రాజెక్టు

★ 32 వేల ఎకరాలకు నీటి పారుదల

★ పి.ఎ.బి.ఆర్. కుడి కాల్వ పనులు, బైపాస్ కెనాల్ పనులు, పి.ఎ.బి.ఆర్. డ్యామ్ ప్రొటెక్షన్ పనులు, జి.ఎస్.బి.సి. పనులు పురోగతిలో ఉన్నాయి

## అన్నమయ్య ప్రాజెక్టు

★ 3 వేల ఎకరాలకు నీటిపారుదల

★ మట్టికట్టపై కాలిబాట వంతెన పనులు, డిస్ట్రిబ్యూటరీల పనులు పురోగతిలో ఉన్నాయి.

## బుగ్గవంక ప్రాజెక్టు

★ 650-1295 మీటర్ల మధ్య మట్టి ఆనకట్ట నుంచి నీరు కారిపోకుండా మరమ్మత్తు పనులు చేపట్టవలసి ఉంది.



## మద్దిలేరు ప్రాజెక్టు



ఘనాపూర్ ఆనకట్ట, మెదక్ జిల్లా

★ 80 ఎకరాల నీటిపారుదల

★ పంట కాల్వల తవ్వకం పూర్తవుతున్నది

★ కొన్ని మరమ్మతు పనులు చేపట్టవలసి ఉంది.

## ఎస్ఆర్ఎస్‌పి I

★ ఎ.ఐ.బి.పి. కింద కొత్తగా 53,048 ఎకరాలకు నీటిపారుదల

★ కాకతీయ కెనాల్, సరస్వతి కెనాల్ కింద డి27, డి28 డిస్ట్రిబ్యూటరీలు, కడ్డం కెనాల్ కింద డి 19 నుంచి 34 వరకు లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.



కళ్యాణి వాగు ప్రాజెక్టు, నిజామాబాద్ జిల్లా

★ కాకతీయ కెనాల్ కింద డిస్ట్రిబ్యూటరీలను బాగు చేసే పనులు, పునరావాసానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి.

★ అన్ని పనులు 2004 మార్చి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తున్నది.

## ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ

★ కొత్తగా 15 వేల ఎకరాల నీటిపారుదల

★ రూ. 30 కోట్లతో ప్రధాన కాల్వకు 284-295 కిలోమీటర్ల మధ్య చేపట్టిన పనులు పూర్తయ్యాయి

★ రూ. 26 కోట్లతో ప్రధాన కాల్వకు వరంగల్ జిల్లాలో 296-311 కిలో మీటర్ల మధ్య, నల్లగొండ జిల్లాలో 334-346 కిలోమీటర్ల మధ్యన చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయి.



వరదరాజ స్వామి గుడి ప్రాజెక్టు, కర్నూలు జిల్లా



వెంగళరాయసాగరం ప్రాజెక్టు, విజయనగరం జిల్లా

### వరద కాల్వ

★ హెడ్ రెగ్యులేటర్ పనులు పురోగతిలో ఉన్నాయి.

★ ప్రధాన కాల్వ ప్రారంభం నుంచి 2 కిలోమీటర్ల పొడవున పూర్తయింది

★ రూ. 20 కోట్లతో 2-6 కిలోమీటర్ల మధ్య ప్రధాన కాల్వ పనులు పురోగతిలో ఉన్నాయి.

★ 6-12 కిలోమీటర్ల మధ్య పనులకు టెండర్ల ప్రక్రియ జరుగుతున్నది

### పి.పి.రావు ప్రాజెక్టు

★ ప్రాజెక్టు పూర్తి అయింది.

★ 2003-04 సంవత్సరంలో నీరు ఇవ్వడం జరిగింది.

★ 11 వేల ఎకరాలకు నీరందిస్తుంది.

### గుండ్లవాగు ప్రాజెక్టు

★ నీరు కారడాన్ని ఆపడానికి చేపట్టిన పనులు పూర్తయ్యాయి.

### ఎస్.ఎస్.పి. :

★ 21,464 ఎకరాలకు నీటిపారుదల

★ సబ్ మైనర్ల తవ్వకం పనులు, సప్లిమెంటేషన్ స్కీముల పనులు, ఎస్ఎస్. ఎడమ ప్రధాన కాల్వ లైనింగ్ పనులు, కొన్ని నిర్మాణపు పనులు పురోగతిలో ఉన్నాయి.

### ఎ.ఎం.ఆర్.పి.

★ 19,168 ఎకరాలకు నీటిపారుదల

★ సిజరిన్ డ్రిల్లింగ్, గ్రౌటింగ్ పనులు, ఎ.పి. జెన్‌కో పనులు, ఎ.కె.బి.ఆర్. పనులు, డిస్ట్రిబ్యూటరీల పనులు పురోగతిలో ఉన్నాయి.

### పి.జె.పి.

★ 22,200 ఎకరాలకు సాగునీరు

★ డిస్ట్రిబ్యూటరీల తవ్వకం పనులు, లైనింగ్, మెకానికల్ పనులు పురోగతిలో ఉన్నాయి.

### ఆర్‌డిఎస్ - ఆర్‌డిఎస్ లింక్ కెనాల్

★ ప్రధాన కాల్వ రిగ్రెడేషన్ పనులు పూర్తయ్యాయి

★ లింక్ కెనాల్ తవ్వకం పనులు పురోగతిలో ఉన్నాయి.

★ 2 ప్యాకేజిలను కాంట్రాక్టుకు ఇవ్వడం జరిగింది.

★ ఆర్‌డిఎస్ 116 నుంచి 126 కిలోమీటర్ల మధ్య పనులు, 8 ప్యాకేజీల పనులు కాంట్రాక్ట్ ఇవ్వవలసి ఉంది.

★ రూ. 50 లక్షల ఖర్చుతో పూడిక తొలగింపు

★ మొదటి సారి ఈ సంవత్సరం 87000 ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతున్నది. ఆర్.డి.ఎస్. విషయంలో ఇది ఒక చరిత్ర


### సుద్దవాగు

★ ఓగిస్పిల్‌వే నిర్మాణం పనులు, మట్టి కట్ట పనులు, కాల్వ ఇడబ్ల్యుఇ అండ్ ఎఫ్.ఇ. పనులు పురోగతిలో ఉన్నాయి.

★ రేడియల్ క్రెస్ట్ గేట్ల ఏర్పాటు పనులు చేపట్టవలసి ఉంది.



స్లాబ్ లిఫ్ట్ స్కీమ్



గొట్టా బ్యారేజ్, శ్రీకాకుళం జిల్లా



సాత్నాల ప్రాజెక్టు, అదిలాబాద్ జిల్లా

## సాత్నాల ప్రాజెక్టు

★ ఆర్.ఎఫ్. రెగ్యులేటర్ నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయి

## అప్పర్ మణియార్ ప్రాజెక్టు

★ ప్రధాన కాల్వకు, డిస్ట్రిబ్యూటరీలను మెరుగుపరిచే పనులు చేపట్టవలసి ఉంది.

★ అగ్రిమెంట్ ఖరారైంది

## కొత్తగా మంజూరు చేసిన ప్రాజెక్టులు

★ **తోటపల్లి బ్యారేజ (విజయనగరం జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 450.23 కోట్లు
- నీటిపారుదల 1,70,000 ఎకరాలు



కౌలాస్‌నాలా ప్రాజెక్టు, నిజామాబాద్ జిల్లా

★ **పెద్దగెడ్డ రిజర్వాయర్ (విజయనగరం జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 26.52 కోట్లు
- నీటి పారుదల 12,500 ఎకరాలు

★ **తాడిపూడి ఎల్.ఐ. స్కీమ్ (పశ్చిమ గోదావరి జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 132.4 కోట్లు
- నీటి పారుదల 1,37,500 ఎకరాలు
- మంచినీటి సరఫరా 4 లక్షల మందికి

★ **పుష్కరం ఎల్.ఐ. స్కీమ్ (తూర్పు గోదావరి జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 144.25 కోట్లు
- నీటి పారుదల 98,260 ఎకరాలు
- మంచినీటి సరఫరా 4 లక్షల మందికి



★ **గుండ్లకమ్మ (ప్రకాశం జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 165.22 కోట్లు
- నీటి పారుదల 98,260 ఎకరాలు



మూసి డ్యాం, నల్గొండ జిల్లా

★ **రామతీర్థం (ప్రకాశం జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 220.11 కోట్లు
- నీటి పారుదల 27,700 ఎకరాలు

★ **ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాల్వ**
- అంచనా వ్యయం రూ. 859.00 కోట్లు (మొదటి దశ)
- నీటి పారుదల 68 వేల ఎకరాలు

★ **జూరాల లింక్ కెనాల్ (మహబూబ్‌నగర్ జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 18.89 కోట్లు
- స్థిరీకరణ 30 వేల ఎకరాలు



నల్ల వాగు ప్రాజెక్టు, మెదక్ జిల్లా

★ **కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (మహబూబ్‌నగర్ జిల్లా)**
- అంచనా వ్యయం రూ. 1500 కోట్లు
- నీటి పారుదల 2,50,000 ఎకరాలు

★ **గుత్ప ఎత్తిపోతల పథకం**
- అంచనా వ్యయం రూ. 145.00 కోట్లు
- నీటిపారుదల 38,792 ఎకరాలు

★ **అలీసాగర్ ఎత్తిపోతల పథకం**
- అంచనా వ్యయం రూ. 107.07 కోట్లు
- నీటిపారుదల 53,793 ఎకరాలు

★ **భీమా ఎత్తిపోతల పథకం**
- అంచనా వ్యయం రూ. 1426.30 కోట్లు



తుమ్మల ఇరవెండి ఎత్తిపోతల పథకము, ఖమ్మం డివిజన్

★ **గోదావరి ఎత్తిపోతల పథకం**

- అంచనా వ్యయం రూ. 930 కోట్లు

★ **వంశధార ఫేజ్ I స్టేజ్ II**

- అంచనా వ్యయం రూ. 124 కోట్లు

★ **ఎస్.ఎస్. లింక్ కెనాల్**

- అంచనా వ్యయం రూ. 240 కోట్లు

★ **తారకరామ తీర్థసాగరం**

- అంచనా వ్యయం రూ. 220.11 కోట్లు

విజయనగరం జిల్లాలోని తోటపల్లి బ్యారేజి, తారకరామసాగర్, శ్రీకాకుళం జిల్లా నారాయణపురం, వంశధార రెండవ దశ, పశ్చిమ గోదావరి జిల్లా తాటిపూడి రిజర్వాయర్, నిజామాబాద్ జిల్లా ఆలీసాగర్ ప్రాజెక్టు పనుల సత్వర పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది.



## సరస్వతి కాలువ

★ శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎడమ వైపున ఆదిలాబాద్ జిల్లాలో 35,735 ఎకరాలకు సేద్యపునీరు కల్పించడానికి సరస్వతి కాలువ ఉద్దేశింపబడింది.

★ 68 వేల ఎకరాల ఆయకట్టు గల కడెం ప్రాజెక్టుకు సరస్వతి కాలువ నీటిని అందజేస్తుంది.



★ సరస్వతి కాలువ పొడవు 47 కి.మీ. దీనికి 28 డిస్ట్రిబ్యూటరీలు ఉన్నాయి. ఈ కాలువ 15 వందల క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్ళగలదు.

★ 1996-97 నుంచి ఎ.ఐ.బి.పి. నిధులతో 27,28 డిస్ట్రిబ్యూటరీలను చేపట్టడం జరిగింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 1996-97లో అటవీ మంత్రిత్వశాఖ ఆమోదం లభించింది.

★ డి-27, డి-28ల క్రింద 13,838 ఎకరాల ఆయకట్టు

★ 1996-97 నుంచి 2002-03 వరకు మొత్తం రూ. 18.29 కోట్లు ఖర్చు అయ్యాయి.

★ ఈ రెండు డిస్ట్రిబ్యూటరీల కింద మొత్తం 13,838 ఎకరాలకు గాను 9,000 ఎకరాలకు సాగు నీటి వసతి కల్పించబడింది.

★ 2003 ఖరీఫ్‌లో ఈ 9000 ఎకరాలకు నీరు విడుదల చేశారు.

★ మిగిలిన 4,838 ఎకరాలకు 2004 జూన్ నెలాఖరుకు సాగునీరు అందజేస్తారు.

★ పంట కాల్వలతో సహా మిగిలిన పనులకు రూ. 910 లక్షలు అవసరం

★ 2003 ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు రూ. 246 లక్షలు ఖర్చు అయ్యాయి



పెన్నార్ కుముదావతి ప్రాజెక్టు, అనంతపురం జిల్లా



సింగీతం రిజర్వాయర్ ప్రాజెక్ట్, నిజామాబాద్ జిల్లా



పెన్నా అహోబిలం ప్రాజెక్టు, అనంతపురం జిల్లా



మంగళమడుగు వాగు, మర్పల్లి మం॥, రంగారెడ్డి జిల్లా

★ సరస్వతి కాలువ ఆధునీకరణకు రూ. 25 కోట్లు వ్యయం కాగల ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

★ ఈ ఆధునీకరణ పనులను 2004 జూన్ నాటికి పూర్తి చేయాలన్నదే లక్ష్యం.

★ ఈ కాలువ కింద 8 నీటి వినియోగదారుల సంఘాలు పనిచేస్తున్నాయి. ఆ సంఘాలకు 2003 అక్టోబరులో ఎన్నికలు జరిగాయి.

★ 1998-2003 మధ్యకాలంలో రూ. 198 లక్షల ఖర్చుతో నీటి వినియోగదారుల సంఘాల ద్వారా ఈ కాల్వ నిర్వహణ, మరమ్మత్తు పనులు చేపట్టారు.

## సదర్‌మర్ ఆనకట్ట

★ గోదావరి నది బ్రాంచ్‌పై 110 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన ఆనకట్ట - సదరమర్

★ ఖానాపూర్, కడెం మండలాలలో 6,848 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఈ ఆనకట్టకు రెండు కాల్వలు ఉన్నాయి.

★ ఈ కాల్వ వ్యవస్థను మెరుగుపర్చడానికి రూ. 7 కోట్ల వ్యయం కాగల పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

★ కాల్వ వ్యవస్థను బాగుచేసిన తర్వాత అదనంగా 5 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి.



★ సదర్‌మర్ ఆనకట్ట కింద గల 5 సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరిగాయి.

## రైతుల అజమాయిషీ

★ సాగునీటిని సమర్ధవంతంగా, సమానంగా పంపిణీ చేసుకునేందుకు, నీటి వనరుల నిర్వహణకు సాగునీటి సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని దానిని అమలు చేసింది.

★ సాగునీటి సంఘాల ఏర్పాటుకై 1997 ఏప్రిల్‌లో "రైతుల నీటి పారుదల నిర్వహణ చట్టం" రూపొందించి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది.

★ 1997 జూన్‌లో 10,292 సాగునీటి సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహింపబడ్డాయి.

★ అదే ఏడాది నవంబరులో 173 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కూడా ఎన్నికలు జరిగాయి.

★ 1998 నుంచి 2003 మార్చి వరకు రూ. 579 కోట్ల ఖర్చుతో సాగునీటి సంఘాలు 52,500 పనులను పూర్తి చేసి 10.08 లక్షల ఎకరాల చివరి భూములకు సాగునీటిని అందజేశాయి.

★ సాగునీటి సంఘాలు 1998-99లో రూ. 118.82 కోట్ల విలువ చేసే 21,406 పనులను,



తలిపేరు ప్రాజెక్టు, ఖమ్మం జిల్లా



వైరా ప్రాజెక్టు, ఖమ్మం జిల్లా



వరంగల్ జిల్లా రేగొండ గ్రామంలో సాగునీటి విడుదల

1999-2000 సంవత్సరంలో రూ. 139.60 కోట్ల వ్యయంతో 17,185 పూర్తి చేశాయి.

★ 2000-01 రబీలో నీటి కొరత ఏర్పడినప్పటికీ గోదావరి డెల్టాలోని సాగునీటి సంఘాలు 60 శాతం నీటితో 15 శాతం అధిక దిగుబడులను సాధించాయి.

★ అలాగే 2001 ఖరీఫ్‌లో కృష్ణా డెల్టా నీటి సంఘాలు 50 శాతం నీటితో పూర్తి ఆయకట్టును సాగు చేయగలిగాయి. 2002 ఖరీఫ్‌లో కూడా కృష్ణా డెల్టాలో నీటి ఎద్దడిని సమర్ధవంతమైన పద్ధతుల ద్వారా అధిగమించగలిగాయి.

★ సాగునీటి సంఘాలకు తిరిగి ఎన్నికలు నిర్వహించిన ఖ్యాతి కూడా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది.

## బిందు, తుంపర్ల సేద్యం

★ సాగునీటిని పొదుపుగా, సక్రమంగా వినియోగించడానికి బిందు, తుంపర్ల సేద్యం ఎంతగానో ఉపకరిస్తుంది.

★ ప్రపంచ వ్యాప్తంగా 29 లక్షల హెక్టార్లలో ఈ సేద్యం అమలులో ఉంది.

★ మనదేశంలో సుమారు 4 లక్షల హెక్టార్లలో ఈ విధమైన సేద్యం అమలవుతోంది.



★ తక్కువ నీటితో అధికోత్పత్తికి ఇది ఎంతో అనువైనది, అనుసరణీయమైనది.

★ ఈ పథకం వల్ల 50 శాతం సాగునీరు ఆదా అవుతుంది.

★ 45 శాతం వరకు విద్యుత్‌ను పొదుపు చేయవచ్చు.

★ రసాయనిక ఎరువుల పొదుపు.

★ చీడపీడల బెడద తక్కువ.

★ 1200 కోట్ల వ్యయం కాగల "ఎ.పి. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు"కు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు 2003 నవంబర్ 3వ తేదీన శ్రీకారం చుట్టారు.

★ మొదటి దశలో 2.5 లక్షల హెక్టార్లలో ఈ పథకాన్ని అమలు చేస్తారు.

★ నాబార్డు రూ. 578.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఋణంగా ఇస్తుంది.

★ మరో 578.5 కోట్లు రైతులకు బ్యాంకులు ఋణంగా ఇస్తాయి.

★ ఈ పథకం క్రింద అయ్యే ఖర్చులో సగం మొత్తాన్ని లేదా 50 వేల రూపాయల గరిష్ట పరిమితికి లోబడి రైతుకు ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది.

★ రాష్ట్ర వ్యాప్తంగా 901 మండలాల్లో ఈ పథకం అమలు చేస్తారు.





బెక్కెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, మహబూబ్‌నగర్ జిల్లా

★ సుమారు 3.58 లక్షల హెక్టార్లకు సంబంధించి 1.85 లక్షల మందికి పైగా రైతులు ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్నారు.

## ప్రతిపక్షాల అసత్య ప్రచారం

★ తెలుగుదేశం ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం అబద్ధాల పుట్ట.

★ తెలంగాణా ప్రాంతాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలంగాణా రాష్ట్ర సమితి నాయకులు విమర్శలు చేస్తున్నారు.

★ నీటి పారుదల రంగంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు పెట్టిన ఖర్చులు, సాధించిన ప్రగతిని పరిశీలిస్తే వాస్తవాలు రుజువవుతాయి.

★ తెలంగాణాలో 9,86,196 ఎకరాలు, ఆంధ్రలో 2,83,245 ఎకరాలు, రాయలసీమలో 1,87,734 ఎకరాల గాప్ ఆయకట్టు స్థిరీకరింపబడినది.

★ కొత్త ఆయకట్టు విషయానికి వస్తే తెలంగాణా జిల్లాలైన కరీంనగర్ జిల్లాలో 5,43,000 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 1,71,880 ఎకరాలు, నిజామాబాద్ జిల్లాలో 27,500 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 25,160 ఎకరాలు కొత్తగా సాగులోకి తీసుకురావడం జరిగింది.



★ కాంగ్రెస్ హయాంలో అమలు చేయలేక మురిగిపోయిన ఎ.పి.-II ఇరిగేషన్ ప్రాజెక్టును తెలుగుదేశం ప్రభుత్వం పునరుద్ధరించ గలిగింది.

★ అంతేగాక, ఎ.పి.-III ప్రాజెక్టు క్రింద రూ. 1079 కోట్లు, ఎ.ఐ.బి.పి. క్రింద రూ. 505 కోట్ల అదనపు ఋణాన్ని సమీకరించగలిగింది.



ఎం.ఐ. ట్యాంక్, తలమడుగు, అదిలాబాద్ జిల్లా

★ 1989-94 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సేద్యపు నీటి రంగంపై పెట్టిన ఖర్చు రూ. 2379.63 కోట్లు. అంటే సాలీనా సగటు వ్యయం రూ. 475.93 కోట్లు.

★ 1994-2003 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ. 8900.00 కోట్లు ఖర్చు పెట్టింది. అనగా ఏటా రూ. 1112 కోట్లు ఖర్చు చేసినట్లే.

★ 1989-94 మధ్యకాలంలో 1,57,600 ఎకరాల ఆయకట్టు అభివృద్ధి చెందింది. అంటే ఏటా 31,520 ఎకరాలు

★ 1994-03 మధ్య 10.69 లక్షల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి అయింది.

★ 1989-94 మధ్య 9 పథకాలకు ఆమోదం లభించింది. అదే 1994-2003 మధ్య 14 పథకాలకు ఆమోదం లభించింది.


రాళ్లపాడు ప్రాజెక్టు, ప్రకాశం జిల్లా

## 1989-94 మధ్య ఆమోదం పొందిన ప్రాజెక్టులు

| | | |
|---|---|---|
| సింగూరు | - | 1989 |
| ఎర్రకాలువ | - | 1993 |
| బుగ్గవంక | - | 1993 |
| అప్పర్ కౌలాసనాల | - | 1993 |
| చెలమల వాగు | - | 1994 |
| మద్దిలేరు | - | 1990 |
| పాలెంవాగు | - | 1993 |
| పెద్దూరు (విశాఖపట్నం) | - | 1993 |
| పోలవరం | - | 1992 |



## 1994-2003 మధ్య ఆమోదం లభించిన ప్రాజెక్టులు

| | | |
|---|---|---|
| భీమ | - | 1996 |
| పులిచింతల, శ్రీరాంసాగర్ II | - | 1996 |
| వరద కాలువ | - | 1996 |
| సూరంపాలెం | - | 2000 |
| ఎర్రవాగు | - | 2000 |
| కొవ్వాడ కాలువ | - | 2000 |
| కొమరం భీమ్ | - | 2000 |
| సుద్దవాగు | - | 2000 |
| వంశధార రెండవ దశలో **1st Phase** | - | 2000 |
| వెలిగల్లు | - | 2000 |
| భూపతి పాలెం | - | 2000 |
| తోటపల్లి | - | 2003 |
| పెద్దగడ్డ | - | 2003 |
| జి.ఎల్.ఐ.ఎస్. (హైడ్రోలజి క్లియరెన్స్) | - | 2003 |


యోగి వేమన రిజర్వాయర్ ప్రాజెక్టు, అనంతపురం జిల్లా




శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

* 1191 కోట్ల రూపాయల ఎ.ఐ.బి.పి. పథకం క్రింద 10 పనులు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయడానికి విశేష కృషి జరుగుతోంది.

| ప్రాజెక్టు పేరు | ఎ.ఐ.బి.పి. (కోట్ల రూపాయలు) |
|---|---|
| శ్రీరాంసాగర్ 1వ దశ | 496.00 |
| సోమశిల | 193.00 |
| నాగార్జున సాగర్ ప్రాజెక్టు | 85.50 |
| చెయ్యేరు ప్రాజెక్టు | 38.87 |
| మద్దువలస | 83.92 |
| జూరాల ప్రాజెక్టు | 219.93 |
| గుండ్ల వాగు | 14.75 |
| మద్దిగడ్డ ప్రాజెక్టు | 7.20 |
| కణుపూరు కాలువ | 9.78 |
| ఎర్రకాలువ | 42.70 |

* పై వివరాలను గమనిస్తే నీటిపారుదల రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందంటూ కాంగ్రెస్, తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసిందని టి.ఆర్.ఎస్. పార్టీలు చేస్తున్న ప్రచారం అసత్యమని తేటతెల్లమవుతోంది.





## రైతులపై దృష్టి
## ప్రాజెక్టుల సృష్టి

ఇదే తెలుగుదేశం లక్ష్యం